
## బిఎస్ఎన్ఎల్ మెంబర్‌గా నియమించడం హర్షణీయం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్‌కుమార్

**తాండూరు, నవంబరు 2, ప్రభాతవార్త :** బిఎస్ఎన్ఎల్ మెంబర్‌గా తాండూరు పట్టణానికి చెందిన గాజుల శాంతుకుమార్‌ను నియమించడం హర్షనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన గాజుల శాంతుకుమార్ బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులుగా కొనసాగుతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తాండూరు అసెంబ్లీ నుండి బిఎస్ఎన్ఎల్ సభ్యునిగా శాంతుకుమార్‌ను నియమించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్‌కుమార్ బిఎస్ఎన్ఎల్ మెంబర్‌గా నియమితులైన శాంతుకుమార్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. భారతీయ జనతాపార్టీలో చిత్తశుద్ధితో పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని రమేష్‌కుమార్ అన్నారు. అనంతరం బిసిసిఐ అండర్ 15 క్రికెట్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన భవిష్య రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కౌన్సిలర్ సాహు శ్రీలత, బిజెపి ఫ్లోర్ లీడర్ అంతారం లలిత తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఆర్.కృష్ణయ్య పోరాటాలతోనే మెస్ చార్జీల పెంపు

### బిసి సంఘం నియోజకవర్గ కన్వీనర్ రాజ్‌కుమార్

**తాండూరు, నవంబరు 2, ప్రభాతవార్త :**
బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేసిన పోరాటాలతోనే తెలంగాణ రాష్ట్రంలోని వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడం జరిగిందని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతున్నట్లు తీసుకున్న నిర్ణయంపై రాజ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్.కృష్ణయ్య హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. అదేవిదంగా బీసీ హాస్టళ్లతో పాటు, గురుకులాలకు సొంత బవనాలు లేవని.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 7న ప్రజాభిప్రాయ సేకరణ

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 2, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని బిసి సంఘాలు, సంచార జాతులు, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ కుల సంఘాల వారు ఈ నెల 7వ తేదీన ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ బిసి కమిషన్ నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ కోరారు. శనివారం ఆయన పేర్కొంటూ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కల్గిన పార్టీల నుంచి, ప్రజల నుంచి ధరఖాస్తుల సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణ లను స్వీకరించటానికి తెలంగాణ బిసి కమిషన్ నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 7న ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు బహిరంగ విచారణను తెలంగాణ బిసి కమిషన్ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, మెంబర్ సెక్రటరీతో కూడిన సభ్యుల బృందం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనుందని కలెక్టర్ వివరించారు. ఆయా కులాల స్థితిగతులపై తెలంగాణ బిసి కమిషన్ బృందానికి వ్యక్తులు, బిసి సంఘాలు, సంచార జాతులు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీ కుల సంఘాలు నమోదిత, నమోదుకాని అసోసిషియేషన్ల నుంచి వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం. మెటీరియల్, సాక్షాలను వారి సంబంధిత కేసులను పేర్కొంటూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షపణలను సభ్యుల ముందు హాజరై ప్రకటనలో ఇచ్చిన నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటుగ 6సెట్లలో తెలుగు లేదా ఆంగ్లం లేదా ఏదైనా భాషలో తెలంగాణ బిసి కమిషన్‌కు సమర్పించవచ్చని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచిం చారు. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి సమాచారం తెలంగాణ గవర్నమెంట్ ఇన్ వెబ్‌సైట్స్‌లో ప్రకటన లభ్యం అవుతుందని కలెక్టర్ వివరించారు. దీనికి సంబందించి మేడ్చల్ జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ద్వారా జిల్లా నుంచి ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనేలా తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

## డీలాపడ్డ రియల్ రంగం

### భూములు, ఇళ్ల స్థలాల ధరలు తగ్గలే.. పడిపోయిన క్రయ విక్రయాలు డిసెంబరు నుండి నేటి వరకు అవస్థలే

**షాద్‌నగర్, నవంబరు 2 ప్రభాతవార్త :** ఒకప్పుడు రియల్ రంగంలో ఓ వెలుగు వెలిగిన ప్రాంతంగా షాద్‌నగర్‌కు పేరుంది. హైదరాబాద్ నగరానికి కూతపెట్టు దూరంలో ఉన్న ఈ ప్రాంతానికి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం కూడా అతి చేరువలో ఉంది. ప్రస్తుతం రియల్ రంగానికి గడ్డు కాలం సాగుతుండడంతో ఈ వ్యాపారాలపై ఆధారపడ్డవారు డీలాపడుతున్నారు. రోజురోజుకు భూములు, ఇండ్ల స్థలాల క్రయ విక్రయాలు క్షీణిస్తుండడంతో ఈ పరిస్థితి చూసి పెట్టుబడులు పెట్టిన వారు లబోదిబోమంటున్నారు. గత డిసెంబరు నుండి నేటి వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా పడిపోయిందనే చెబుతున్నారు. ఒకవైపు భూముల, ఇండ్ల స్థలాల ధరలు తగ్గనప్పటికీ క్రయ విక్రయాలు మాత్రం పడిపోయాయి.డిసెంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత క్రమేనా ఈ వ్యాపారం మందగిస్తూ వచ్చింది. నేటి నవంబరు నెల వరకు పెద్ద మొత్తంలో క్రయ విక్రయాలు జరగకపోవడం పట్ల వ్యాపారస్తులు, ప్రజలు ఏం జరుగుతుందని వేచి చూస్తున్నారు. జనవరిలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడ్డాక ఆశాజనకంగా ఉంటుందని అందరూ భావించారు.

**గణనీయంగా పడిపోయిన రిజిస్ట్రేషన్లు**

గత జనవరి నుండి షాద్‌నగర్, ఫరూఖ్‌నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో రిజిస్ట్రేషన్ల పరంగా పరిస్థితిని పరిశీలిస్తే గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్లు చాలా మటుకు తగ్గాయి. ఈ జనవరి నుండి నవంబరు వరకు ఫరూఖ్‌నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కేవలం 15 వేల డాక్యుమెంట్లు మాత్రమే రిజిస్ట్రేషన్ అయ్యాయి. అంటే సగటున నెలకు 1500 డాక్యుమెంట్లు మాత్రమే క్రయ విక్రయాలు జరిగాయి. అంటే రోజుకు 15 నుండి 50 వరకు అన్నమాట. గత సంవత్సరం 25 వేలకు పైగానే జనవరి నుండి నవంబరు వరకు క్రయ విక్ర యాలు జరిగిన దాఖలాలు ఉన్నాయి. ఇక షాద్‌నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పరిస్థితిని పరిశీలిస్తే జన వరి నుండి నవంబరు వరకు 7 వేల డాక్యుమెంట్లు మాత్రమే రిజిస్ట్రేషన్లు జరిగాయి. గత ఏడాది ఇదే సమ యంలో 15 వేల డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అయ్యాయి. ఉదాహరణకు నాగులపల్లి రోడ్డులో రెండు వేల రూపాయలు ఉన్న రిజిస్ట్రేషన్ విలువ ఇప్పు డు 5300 రూపాయలుగా పెంచారు. దాదాపు మున్సి పాలిటీ పరిధిలో సోలీపూర్, చటాన్‌పల్లి ప్రాంతాల్లో ప్రభుత్వ విలువ 2300 గా ఉంటే మిగతా ప్రాంతాల్లో 5300లుగా పెరిగింది. ఇక పరిగి రోడ్డులో గజానికి 16 వేల విలువ కమర్షియల్ ఇండ్ల స్థలాలకు ఉంది. ధరణి వల్ల ఆయా భూ ములకు సంబంధించిన వివాదాలు రికార్డులో చూపడం, కేసులు, నిషేధిత జాబితాలో చూపడంతో వాటిని పరి ష్కరించుకోలేక భూ వ్యాపారం డీలా పడింది.



షాద్‌నగర్ పట్టణ కేంద్రం



షాద్‌నగర్, ఫరూఖ్‌నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలు

**సంక్షోభమే అయినా ధరలు తగ్గలే**

షాద్‌నగర్‌లో రియల్ ఎస్టేట్ సంక్షోభంలో ఉందని అన్ని వర్గాలు చెబుతున్నప్పటికీ అటు భూముల ధరలు, ఇటు ఇండ్ల స్థలాల ధరలు మాత్రం ఏమాత్రం తగ్గలేదు. అవి తటస్థంగానే ఉన్నాయని ప్రజలు అంటున్నారు. భూములు, ఇండ్ల స్థలాల ధరలు తగ్గితే కొందామని ఆశపడుతున్న సామాన్య జనం మాత్రం ఇంకా వాటి కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు.

**ఆర్ఆర్ఆర్ వస్తే కొంత ఆశాజనకం**

ఈ ప్రాంతంలో పడిపోయిన రియల్ వ్యాపారం మళ్లీ పుంజుకోవాలంటే రీజనరల్ రూరల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) పనులు ప్రారంభమైతే తప్ప అంత తొందరగా రియల్ రంగానికి ఊపు రాదని వ్యాపారస్థులు అంటున్నారు. ప్రస్తుతానికి షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, కొందుర్గు, నందిగామ, చౌదరిగూడ, ఫరూఖ్‌నగర్, కేశంపేట, షాద్‌నగర్ పట్టణ ప్రాంతాలలో ఈ వ్యాపారం ఆశాజనకంగా లేదు. ఆర్ఆర్ఆర్ వస్తే భూముల క్రయ విక్రయాలు పుంజుకుంటాయని, ఆ తర్వాత ఇండ్ల స్థలాల విక్రయాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. 50 లక్షలకు తక్కువ లేకుండా ఈ ప్రాంతంలో భూమి లభించడం లేదు. అంతా కోట్ల పై మాటే. అదేవిధంగా ఇండ్ల స్థలాలు కూడా పట్టణంలో ఆ యా కాలనీలలో గజం 25 వేల నుండి 30 వేల వరకు ధర పలుకుతుంది. ఇక పట్టణ శివారులో పది వేల నుండి 15 వేల వరకు లే అవుట్ ఉన్న ప్లాట్లలో మా త్రమే ధర పలుకుతుంది. ఎలికట్ట వద్ద మైక్రోసాఫ్ట్ కంపెనీ ఏర్పాటు కావడంతో కొంత పరిగి రోడ్డు ప్రాంతాల్లో అడ పా దడపా వ్యాపారాలు జరుగుతున్నాయి. అంతే తప్ప మిగతా ప్రాంతాల్లో ఓ మాదిరి వ్యాపారం జరుగుతుందని స్థానికులు అంటున్నారు.

## షాద్‌నగర్ పట్టణంలో కుక్కల బెడద

### ఒంటరిగా వెళ్లినా.. గుంపులుగా వెళ్లినా మీద పడి కరుస్తున్న వైనం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 02) :** షాద్‌నగర్ పట్టణంలో రోజు రోజుకి కుక్కల బెడద ఎక్కువవుతుంది. ఎక్కడికి వెళ్లినా ప్రజలను కుక్కలు వెంటాడి కరుస్తుండడంతో ఇప్పటికే ఐదు సంఘటనల్లో పలువురు గాయపడ్డ దాఖలాలున్నాయి. తాజాగా ఆనంద్ కాలనీలో వెంకటేశ్వర రావు అనే వ్యక్తి బైకుపై వెళ్తుంటే కుక్కలు వెంటబడి బైకుపై నుంచి కిందేసి మరీ కరిచాయి. ఇది గమనించిన స్థానికులు కేకలు వేయడంతో కుక్కలు వెంకటేశ్వర రావును వదిలేసి పారిపోయాయి. దీంతో ప్రజలు బయటికి వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఒకవేళ చిన్నపిల్లలు, మహిళలు ఉంటే వారి పరిస్థితి ఏంటని ప్రజలు మున్సిపాలిటీ అధికారులను ప్రశ్నిస్తే, బ్లూ క్రాస్ లాంటి సంస్థలు స్పందిస్తాయని, అందుకే కుక్కలు అరిచినా, కరిచినా పట్టించుకోమని షాద్‌నగర్ మున్సిపాలిటీ సుద్దపూస కబుర్లు చెబుతోంది. మనిషి ప్రాణాలకంటే జంతువుల ప్రాణాలే ఎక్కువైపోయాయా అని మరోవైపు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సంఘటనపై స్పందించిన సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డి మాట్లాడుతూ ఒకవేళ కుక్కలపై చర్యలు తీసుకోలేకపోతే ప్రత్యామ్నాయ మార్గాలను చూపించాలని, కుక్కలు కరిస్తే ఎన్ని అగచాట్లు పడాల్సి ఉంటుందో అధికారులకు తెలియనిది కాదని, మరి వాటిని నివారణకు మార్గదర్శకాలు అడ్డొస్తే వాటిని తీసుకెళ్లి ఎక్కడైనా అడవుల్లో వదిలివేయాలని, కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేపట్టాలని, అంతేగానీ ప్రజలను చంపడానికి ప్రయత్నిస్తున్న కుక్కలను వదిలేసి మున్సిపల్ అధికారులు కాకమ్మ కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. మున్సిపల్ అధికారులు ఈ వ్యవహారాన్ని పట్టించుకోకపోతే ప్రజలే తిరగబడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్లే పరిస్థితి లేదు.. మహిళలు ఒంటరిగా తిరిగే పరిస్థితి లేదని, చివరికి బైకుపై వెళ్తుంటే కూడా కుక్కలు వెంటబడి దాడి చేస్తుంటే ఇంతకంటే ఘోరం ఏముంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు మేల్కొని పట్టణంలో ఈ కుక్కల హడావిడిని నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి, డాక్టర్ సరస్వతి,రాష్ట్ర స్థాయి శిక్షకులు

## రొటీన్ ఇమ్యూనైజేషన్‌పై శిక్షణ కార్యక్రమం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 2, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో రొటీన్ ఇమ్యూనైజేషన్ (ఆర్ఐ)పై జిల్లా స్థాయిలో రెండు రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథస్వామి ప్రారంభించారు. శనివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో జిల్లా స్థాయిలో రొటీన్ ఇమ్యునైజేషన్‌పై డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి, జిల్లా వ్యాక్సినేషన్ అధికారి డాక్టర్ సరస్వతిల ఆద్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి శిక్షకులు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, బస్తీ దావాఖానాలు, పల్లె దావాఖానాల వైద్య అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి మాట్లాడుతూ వాక్సిన్ వేయటంతో పాటు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండే విధంగ మెరుగు పర్చుకోవటం లక్ష్యంగా ఈ శిక్షణను ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్య శాఖ ప్రాథమిక ఆరోగ్య సేవల్లో సమగ్రతను, సామర్థ్యాన్ని పెంచటానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా జాతర బందోబస్తు



మెథడిస్ట్ చర్చిను పరిశీలిస్తున్న సిఐ రఘురాములు ఎస్సై వేణుగోపాల్‌గౌడ్

**ధారూర్, నవంబర్ 2 ప్రభాతవార్త** ఈ నెల 12న జరుగబోయే మెథ డిస్ట్ క్రిస్టియన్ జాతరకు పకడ్బందీగా నిర్వహిస్తామని సిఐ రఘురా ములు అన్నారు. శనివారం మండల పరిధిలోని ధారూర్‌స్టేషన్ దో ర్నాల గ్రామాల మధ్యలో ఉన్న మెథడిస్ట్ క్రిస్టియన్ చర్చ్‌ను స్థానిక ఎస్సై వేణుగోపాల్ గౌడ్‌తో కలిసి చర్చి ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భగా సిఐ మాట్లాడుతూ దుకాణాలు రోడ్డు మీదకు రాకుండా చూడాలని ఎస్ఐ చూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గట్టి బందోబస్తు నిర్వహిస్తామన్నారు. పక్కనే ఉన్న కాగ్న నది చెక్‌డాం వద్ద లోతు ఎక్కువగా ఉండడంతో అటువైపు భక్తులు వెళ్లకుండా కంచెను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాంగణంలో కిష్టమైన ప్రాంతంలో భారీ గేట్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాం టి ఇబ్బందుల కలుగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

## కస్తూర్బా బాలికల గురుకులం మరమ్మత్తు పనుల పరిశీలన

### రూ.20 లక్షలతో వసతుల కల్పన విద్యార్థులతో దీపావళి వేడుకలు జరుపుకున్న సిద్దురెడ్డి

**శంషాబాద్, నవంబర్ 2. ప్రభాతవార్త** శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని కస్తూర్బా గురుకుల పాఠశాల భవనాన్ని మరమ్మత్తులు చేయడంతో పాటు విద్యార్థినీలకు అవసరమైన కనీస వసతులను ఏర్పాటు చేస్తున్న దాత శనివారం పనులను పరిశీలించారు. దీపావళి పర్వదినం సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి వారితో కలసి బాణసంచా వేడుకలను జరిపించారు. పాలమాకుల కస్తూర్బా గురుకుల పాఠశాలలో కనీస వసతులు లేవని గత కొన్ని రోజుల క్రితం విద్యార్థినులు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగిన సంగతి పాఠకులకు విధితమే. ఈ విషయం పత్రికల్లో చానల్లో రావడంతో స్పందించిన కందకట్ల సిద్దు రెడ్డి తన సొంత డబ్బులతో పాఠశాలను మరమ్మత్తు చేయడంతో పాటు అవసరమైన వసతులు ఏర్పాటు చేస్తానని అధికారులకు విన్నవించారు. దీనితో ప్రభుత్వం అనుమతి మంజూరు చేయగా పాఠశాల భవనాన్ని మరమ్మత్తులు చేయడంతో పాటు కొత్త రంగులు వేయించారు. దాదాపు 300 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో వారికి అవసరమైన నూతన బాత్రూంలను స్నానపు గదులను నిర్మించారు. ప్రతి తరగతి గదిలో విద్యార్థులు పడుకునే గదులలో ఫ్యాన్లు. లైట్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు మంచినీటి సమస్యను తీర్చేందుకుగాను గంటకు 1000 లీటర్ల కెపాసిటీ గల ప్యూరిఫైయర్ను ఏర్పాటు చేశారు. ఈగలు దోమలు రాకుండా మెస్ ఏర్పాటు చేశారు. పాఠశాల భవనం చుట్టూ సీసీ కెమెరాలను కూడా బిగించారు. గతంలో ఉన్న టీవీలు కంప్యూటర్లు మరమ్మతుకు రావడంతో వాటన్నిటిని రిపేర్ చేయించారు. బడిని గుడిగా మార్చే విధంగా కొత్తరకం పెయింటింగ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు సిద్దు రెడ్డి తెలిపారు. తాను పుట్టి పెరిగిన ప్రాంతంలో విద్యార్థులు సమస్యలతో ఉన్నారని తెలిసి తాను చెల్లించిపోయి వీటిని చేయడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. దీనివల్ల తాను ఎలాంటి ప్రతిఫలం ఆశించడం లేదని గతంలో తాను చిన్నప్పుడు పడిన కష్టాలను గుర్తుకు తెచ్చుకొని అలాంటి బాధలు విద్యార్థులకు కలగకుండా ఉండడం కోసమే వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు కందగట్ల సిద్దు రెడ్డి తెలిపారు. ధనవంతులు తమ తమ ప్రాంతాలలో ఇలాంటి కార్యక్రమాలను చేపడితే వారి భవిష్యత్తు ఎంతో మంచిగా ఉంటుందని సూచించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు దీపావళి మిఠాయిలు పంచిపెట్టి వారితో టపాసులు కల్పించారు.



విద్యార్థులతో దీపావళి వేడుకలు జరుపుకున్న సిద్దురెడ్డి

## క్రీడా విజేతలకు ప్రశంసల వెల్లువ





విజేతలను అభినందించిన ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఉపాధ్యాయులు

**శామీర్‌పేట, నవంబరు 2, ప్రభాతవార్త**
కేశవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో జిల్లా స్థాయిలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీల్లో రాణించి విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యులు సుబ్బారావు,పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. శామీర్‌పేట, కుశాయిగూడ, ఉప్పల్ ప్రాంతాల్లో జరిగిన జిల్లా స్థాయిలో వివిధ క్రీడా పోటీల్లో రాణించి బహుమతులను సాధించిన విద్యార్థులను వారు ప్రశంసించి అభినందనలు తెలియజేశారు. క్రీడారంగంలో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని, గ్రామానికి, పాఠశాలకు గుర్తింపు తీసుకరావాలని ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాలొన్నారు.


## ఎబివిపి పట్టణ కమిటీ ఎన్నిక

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 02 :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ షాద్‌నగర్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాష్ తెలిపారు. పట్టణ అధ్యక్షులుగా మధుసూదన్, కార్యదర్శిగా నవీన్ నాయక్‌లను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ఏబీవీపీ అని, విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు. 1949 జులై9న ఐదు మంది విద్యార్థులతో ఢిల్లీ యూని వర్సిటీలో ఏర్పడిందని, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆంగ్గనైజే షన్‌గా ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా పట్టణ కమిటీ ఉపా ధ్యక్షులుగా సాయి కుమార్, అక్షయ్, జగదీష్, దీపక్, సంయుక్త కార్య దర్శులుగా విజయ్, సాయి, కిరణ్, లోకేష్, నవీన్,ఎస్ఎఫ్‌డి రాజేందర్, కన్వీనర్‌గా, హాస్టల్స్ విష్ణు, మహేందర్, పవణ్, జశ్వంత్, మీడియా కన్వీనర్‌గా అనురాగ్, తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ ప్రభుత్వ హాస్పిటల్లో బిఎస్సీ నర్సింగ్ అడ్మిషన్లు ప్రారంభం

**కొడంగల్ రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త** కొడంగల్ ప్రభుత్వ హాస్పి టల్లో బిఎస్సీ నర్సింగ్ అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ లిల్లి మేరీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండగల్ విద్యార్థి నులకు గొప్ప అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సరం నూ తనంగా మంజూరైన బిఎస్సీ నర్సింగ్ కాలేజీకి మొత్తం 60 సీట్లు అ లాట్మెంట్ అయినట్లు తెలిపారు. ఎవరైతే ఎంసెట్ రాసి కౌన్సిలింగ్‌లో పాల్గొని సీటు అలాట్మెంట్ అయిన వాళ్లు మాత్రమే అడ్మిషన్‌లు తీసు కుంటున్నట్లు తెలిపారు. ఫస్ట్ పేస్‌లో 45 సీట్ల కు అడ్మిషన్ జరుగుతున్నాయని తెలిపారు. మిగతా సీట్లు సెకండ్ పేస్, థర్డ్ పేస్ ఉంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం



## కాంగ్రెస్‌పార్టీతోనే బిసిలకు అధిక ప్రాధాన్యం

### డిసిసి అధ్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి

**వికారాబాద్ రూరల్, నవంబర్ 2. ప్రభాతవార్త** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వే (బిసి కులగణన) అంశంపై విస్తృత స్థాయి సమావేశం శనివారం సత్యభారతి ఫంక్షన్ హాల్లో నిర్వహిం చడం జరిగింది. ఈ సమావేశానికి డిసిసి అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా శాసనమండలి విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి హాజరుకాగా బిసి డిక్లరేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లా డుతూ ఉదయ్పూర్ డిక్లరేషన్‌లో మాట ఇచ్చిన ప్రకారం బిసిలకు కాంగ్రెస్‌పార్టీ న్యాయం చేస్తుందని ఇచ్చిన మాట ప్రకారం బిసి కమిషన్‌ను ఏర్పాటు చేసి ప్రతి జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి బిసిల సమస్యలపై చర్చించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. అదే విధంగా అతిత్వరలో బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మరొక సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఆ సమా వేశంలో బిసిలలో ఉన్న అన్ని ఉపకులాలు వారి సమస్యలు లిచతపూ ర్వకంగా ఇచ్చే అవకాశాలు ఆ సమావేశంలో ఉంటాయని ఈ సదర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్‌రెడ్డి తాండూర్ మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభరాణి అదేవిధంగా సీనియర్ నాయకులు సత్యనారాయణ కిషన్‌నాయక్ మహిపాల్‌రెడ్డి సుధాకర్‌రెడ్డి రఘువీర్ రెడ్డి ధారసింగ్ అనంత్‌రెడ్డి కృష్ణారెడ్డి లక్ష్మణ్ ఉత్తమ్‌చంద్ రవిగౌడ్ హన్మంత్ ముదిరాజ్ పరుశరామ్ రెడ్డి లాల్‌కృష్ణ ప్రభాకర్ గౌడ్ శ్రీనివాస్ ముదిరాజ్ రాజ్‌శేఖ ర్‌రెడ్డి జాఫర్ ముక్తార్ షరీఫ్ అశోక్ ఆంజనేయులు సురేందర్‌ముదిరాజ్ సతీష్‌రెడ్డి పల్లవి రహీం విజయ్‌కుమార్ యాదగిరి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేకాట ఆడుతున్న ఆరుగురిపై కేసు నమోదు

**పూడూరు, నవంబరు 2, ప్రభాతవార్త :** పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చెన్‌గోముల్ ఎఎస్ఐ సత్యయ్య కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ గ్రామానికి చెందిన బాయికాడి లక్ష్మయ్య,మహ్మద్ హుసేన్,ఎండి సిరాజ్, మహ్మద్ యూసూఫ్‌ఖాన్, సయ్యద్ రాహుఫ్,మహ్మద్‌తాజ్‌లు శుక్రవారం రాత్రి బాకాపూర్ శివారులోగల ఎండి యూసూఫ్ ఫాంహౌస్‌లో పేకాట ఆడుతున్నారు.నమ్మదగిన సమాచారం మేరకు చెన్‌గోముల్ పోలీసులు ఫాంహౌస్‌పై దాడిచేసి పేకాట ఆడుతున్న పైన పేర్కొన్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారినుండి రూ.10వేల 5వందల నగదుతో పాటు 3 సెల్‌ఫోన్లను స్వాదీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**షాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త :**చేవెళ్ల మం డల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆది వారం విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ జి.వి. కోటేశ్వర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల సబ్‌స్టేష న్‌లో ఉదయం 10గంటల నుండి అందుబాటులో ఉంటామన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరాలో ఏమైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు.

